# కఠిన హృదయాలు

— శ్రీ —
వై. రామమూర్తి

అది సాయం సమయం. హిందూస్థానీ స్త్రీ పురుషు లిద్దరు ఒక హైరోడ్డు ప్రక్కను కూర్చుని హార్మోనియంతో పాటలుపాడుతూ భిక్ష మెత్తుకుంటున్నారు. సమీపములో ఆ హైరోడ్డు ప్రక్కనేవుంది రెండంతస్థుల భవనం. ఆ మేడ మొదటి యంతస్తు వీధివైపు వరండాలో తిరుగుతూ, ఏడుస్తూవున్న చంటి బిడ్డను బుజ్జగిస్తూ వున్నదా గృహిణి. ఈమె వైపు బడింది ఆ అనాథుల దృష్టి.

గేటుదాటి లోనికి ప్రవేసింపగానే హార్మోనియంవేయటం మొదలు పెట్టాడు. దానితోపాటు గొంతుక కలుపుచూ, వినసొం పుగా బంగాలిస్టైల్లో పాడుతూవుంది అతను వెంటనున్న యువతి. త్రోవపోయేవారు అందరూ ఆ గేటుదగ్గరనే ఆగిపోయారు ఆకోకిల గానం వింటూను. పైనుండి తల్లి పిల్లాడు నిశ్చేష్టులై వింటూవున్నారా పాటలు.

ఇంతకుముందే ఆమెభర్త డ్యూటీనుండి కారులోవచ్చిన డాక్టరు సూటు, బూటు, హేటు దీసి అటుపెట్టి మిద్దెమీద వీధి వరండాలోనికి వచ్చినాడు జోరుగ. "యేం అలానిలబడ్డావ్? వాళ్లని పొమ్మని చెప్పకూడదు?" అన్నాడు భార్యతో. వాళ్లను అంతకుముందే వెళ్లిపొమ్మని చెప్పుదామనుకుంది కాని, ఆపాటలు వినసొంపుగా వుండటంచేత పొమ్మనటానికి నోరు వచ్చిందికాదామెకు. చివరకు అతడె "ఛా-ఛా"అని రెండుసార్లు తలవిసురుతు కోపంతో అన్నాడు.

తల్లిదగ్గిరున్నా పిల్లాడు తాను తింటూవున్న చేతిలోని బిస కత్తు ముక్కను ఆబిక్కముఖం వేసుకొని చూస్తూవున్న అనాథుల వైపు విసిరాడు జాలి చూడ్కులతో. "అలాగే చూస్తున్నావేం వాళ్లవంక, రా-పద"అంటూ అక్కడనే నిలబడివున్న భార్యను చెయిపట్టి లోనికి లాక్కుపోయాడు డాక్టరు. పిల్లాడు విసిరేసిన ఆ బిసకత్తుముక్క క్రిందపడకుండగా ఆతురతతో అమృతంలాగందు కున్నారా అభాగ్యులు—యిదే ఆ కఠిన హృదయాల కనికర ప్రసాద మని యెంచి—దాంతో తృప్తిపడుతూ—